క్లుప్తంగా

5న సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్ : డిసెంబర్ 5న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సందీప్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ కొ ట్టుకుపోవడం ఖాయమని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లోని చిన్నకొండూర్ చౌరస్తా వద్ద మంగళవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్యలపై చర్చించకుండా అసెంబ్లీలో నిద్రపోయే కూసుకుంట్ల మునుగోడు నియోజకవర్గానికి అవసరమా అని ప్రశ్నించారు. డమ్మీ క్యాండిడేట్ కావాలా లేక డైనమిక్ లీడర్ కావాలో ప్రజలే నిర్ణయించాలన్నారు. ఈ ప్రాంతంలోని సమస్యలపై తాను అసెంబ్లీలో గడగడలాడించానని తెలిపారు. ప్రభుత్వం స్పందించి నిధులు ఇవ్వకపోవడంతోనే పదవికి రాజీనామా చేశానని తెలిపారు. అనంతరం వలిగొండ రోడ్డు వరకు రోడ్‌షో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పీసీసీ ప్రధానకార్యదర్శి పున్న కైలాష్‌నేత, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి.హన్నుభాయ్, సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మాగౌడ్, కౌన్సిలర్లు సందగళ్ల విజయ, కామిశెట్టి శైలజ, నాయకులు చిక్క నర్సింహ్మా, తిరుపతి రవీందర్, పిల్లలమర్రి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మురళి, మొగుదాల రమేష్, తడక చంద్రకిరణ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సాయిలు, లింగస్వామి, అబ్దుల్ రహీం , ఏసు, రాము, అబ్బాస్‌బేగం ఉన్నారు.

అణగారిన వర్గాల వారికే రాజ్యాధికారం ఇవ్వాలి



మాట్లాడుతున్న విశారదన్ మహరాజ్

వలిగొండ : అణగారిన వర్గాల వారికే రాజ్యాధికారం ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ అన్నారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి డీఎస్పీ అభ్యర్థి నల్ల నరేందర్‌తో కలిసి రోడ్డు షో నిర్వహించి మాట్లాడారు. ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రెడ్ల పార్టీ అని, బీఆర్ఎస్ వెలమల పార్టీ అని, బీజేపీ బ్రాహ్మణ పార్టీ అని ఈ ప్రాంతంలో పోటీ చేసే అభ్యర్థులంతా అగ్రవర్ణాల వారే నని ఎవ్వరిని గెలిపించినా వారంతా ఒక్కటవుతారన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ లు అంతా ఏకమై అణగారిన వారికి మద్దతు తెలుపాలని, టార్చి లైట్ గుర్తుకు ఓట్లు వేసి నరేందర్‌ను గెలిపించాలని కోరారు.

బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



భువనగిరి టౌన్ : ఓటు అభ్యర్థిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాగారంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలన్నారు. చేయ్యి గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ , జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్, బెలిద సునీతా నాగేశ్వర్ , తీగల కిష్టయ్య ,పాశం సతి రెడ్డి, కాసుబా శ్రీనివాస్ రావు, రామకృష్ణారెడ్డి, బడుగు సత్యనారాయణ, యుగెంధర్ రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, కిష్టయ్య, లింగస్వామి, సుధాకర్, సాయి, వెంకన్న పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్ బోడపట్ల భారతమ్మ భర్త జాన్‌రెడ్డి మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వెంకట్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, గుర్రం లక్ష్మ రెడ్డి, గరిసె రవి, కాసుల వెంకన్న, పూలగుర్ల సుదర్శన్ రెడ్డి, అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి టౌన్ : తనను గెలిపించాలని కోరుతూ మంగళవారం భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు, చెరువు కట్టపై వాకర్స్‌ని కలిసి మాట్లాడారు. భువనగిరి పట్టణంలో ప్రధాన రహదారి గుండా దుకాణాదారులకు ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, ప్రముఖ గాయకురాలు వెన్నెల అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంతో పాటు రేవనపల్లిలో కుంభంను గెలిపించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, సామ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు గునిగంటి రమేశ్, సూరెపల్లి రమేశ్, కట్కూరి పాండు, రావుల జంగయ్య, అనిల్, కుక్క కుమార్, గునిగంటి వెంకటేశ్, జయసూర్య, జింకల కుమార్, కీర్తి సంజీవ తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : మాట్లాడుతున్న అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి : మార్నింగ్ వాకర్స్‌ను ఓటు అభ్యర్థిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రజలు నన్నే గెలిపిస్తారు

ఐదేళ్లుగా ప్రజల మధ్యన ఉన్నా
బహుజన బిడ్డగా ఆదరిస్తున్నారు
కాంగ్రెస్ ఆలేరు అభ్యర్థి బీర్ల అయిలయ్య

సాక్షి,యాదాద్రి



'సామాజిక సేవా కార్యక్రమాలతో గడిచిన ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉన్నాను. పార్టీ, సేవా కార్యక్రమాలు చేశాను. నా పనితీరును గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇచ్చింది. బహుజన బిడ్డనైన నన్ను ఆలేరు ప్రజలు ఆదరిస్తున్నారు. 50 వేల మెజార్టీతో గెలుస్తాననే నమ్మకం ఉంది' అని కాంగ్రెస్ ఆలేరు అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. 'సాక్షి' ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు.

నాకు ఎలాంటి పదవులు లేకున్నా.. సామాజిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టాను. ఇంటింటికి నీళ్ల క్యాన్లు, చావులు, బతుకులకు, చదువులకు, పేదల ఇంటి నిర్మాణం కోసం తోచిన సాయం చేశాను. నాపై ప్రజలకు నమ్మకం కలిగింది. గ్రామాల్లో ప్రచారం కోసం వెళ్లినప్పుడు మహిళలు హారతులు పట్టి తిలకందిద్ది ఆశీర్వదిస్తున్నారు. తండోపతండాలుగా జనం నావెంట కదిలి వస్తున్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ చేస్తా..

సేవచేసే అవకాశం ఇవ్వమని ప్రజలను కోరుతున్నా. ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయడం నా మొదటి లక్ష్యం. 20ఏళ్లగా రఘునాథపురం మండలం కోసం ఎదురుచూస్తున్నారు. అనాలోచితంగా ఏర్పాటు చేసిన మోటకొండూరు మండలాన్ని సవరిస్తాం. చాడ లేదా ముత్తిరెడ్డిగూడెం కానీ అందరి ఇష్టం మేరకు మండలాన్ని ఏర్పాటు చేయిస్తా. లింక్‌రోడ్లన్ని బీటీరోడ్లుగా మారుస్తా. గంధమల్ల ప్రాజెక్టు ద్వారా నీరు తెచ్చి 10మండలాలను సస్యశ్యామలం చేస్తా. నాసొంత నిధులతో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ఏర్పాటు చేస్తా. ప్రతి మండలంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా.

ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధిని విస్మరించారు..

ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండరు. కరోనా సమయంలో పేదల కోసం ఆలోచించలేదు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. ధనార్జనే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి పనిలో 30శాతం కమిషన్ తీసుకుంటూ.. సొంత కార్యకర్తలతో కూడా నాకేం లాభం అనే విధంగా వ్యవహరించారు. అందుకే ప్రజలు నాపై ఆదరణ చూపుతున్నారు. బహుజన బిడ్డగా ప్రతి ఒక్కరి సమస్యను అర్థం చేసుకుని వారి అవసరాలకు అనుగుణంగా స్పందిస్తున్నాను.

అందరికీ అందుబాటులో ఉంటా..

ఐదు సంవత్సరాలుగా అందరితో అన్నలా, తమ్ముడిగా, బిడ్డగా కలిసి పనిచేస్తున్న. నాకు ఎలాంటి తారతమ్యాలు లేవు. అందరికీ అందుబాటులో ఉంటూ, అందరినీ సమానంగా చూస్తున్నారు. అలాగే రాబోయే ఐదు సంవత్సరాలు పనిచేస్తా. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తా. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆలేరు నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా.

అధికారంలోకి రాగానే గ్యారంటీలను అమలు చేస్తాం



ఆలేరురూరల్ : ప్రచారంలో మాట్లాడుతున్న అయిలయ్య పక్కన మోత్కుపల్లి నర్సింహులు



గుండాలలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

- ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తొమ్మిదేళ్ల పాలనలో గొంగిడి సునీత నియోజకవర్గంలో చేసింది శూన్యమన్నారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, లోకేష్, చెక్క వెంకటేష్, అకవరం మోహన్‌రావు బాలరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

గుండాల : తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత చేసిన అవినీతిని కక్కిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని నూనెగూడెం, గంగాపురం, వెల్మజాల, గుండాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంగి అలివేలు, కొర్న నరేష్, ఉపసర్పంచ్ మంజుల, అత్తి భాస్కర్, మాజీ ప్రజాప్రతినిధులు ద్యాప కృష్ణారెడ్డి, కోలుకొండ యాదగిరి, అత్తి సత్తయ్య, చిందం ప్రకాష్, వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ భిక్షం గౌడ్ షర్ఫోద్దీన్ పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

తుర్కపల్లి : ఆలేరు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ గెలిస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు. ఆలేరులో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కుటుంబం, రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికే లబ్ధి చేకూరుతుందన్నారు. వీరారెడ్డి పల్లిలో ఐలయ్య సతీమణి బీర్ల అనిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బోరెడ్డి హన్మంత్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్‌యాదవ్, సత్యనారాయణ, గౌస్‌మియా పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గ్రామ శాఖ, యువత పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యేగా గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి



బీబీనగర్ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

బీబీనగర్: ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే మూసీ ప్రక్షాళన చేయించడం, బ్రిడ్జిల నిర్మాణాలు చేయించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. శేఖర్‌రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయాడని అవగాహన లేని నాయకులు మరోసారి ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నారని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. విద్యార్థులకు డిగ్రీ కళాశాల కట్టిస్తానన్నారు. భువనగిరి ప్రజల కోసం తన సొంతంగా ప్రత్యేక మేనిఫెస్టోను తయారు చేశానన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం : వీర్రాజు

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గూడూరు నారాయణరెడ్డికి ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బీజేపీ చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎన్నం శివకుమార్, కౌన్సిలర్ సుర్కంటి జ్యోతిరంగారెడ్డి, సత్యం, నోముల గణేశ్, గంజి బస్వలింగం, తండ రమేశ్, డబ్బీకార్ సాహేశ్, ఏలే శ్రీనివాస్, సుశీల, సీత లక్ష్మ ణ్, గంగిడి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

భువనగిరి : కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతూ బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులను కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ న్యాయవాదులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వేమల అశోక్, రవికుమార్, జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సాయిబాబా దేవాలయం నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు నిర్వహించిన బైకు ర్యాలీలో మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, బోర్ర రాకేష్, విజయ్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : మాట్లాడుతున్న నారాయణరెడ్డి



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీలో పాల్గొన్న సోము వీర్రాజు

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం



భువనగిరి : ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : రోడ్‌షోలో పాల్గొన్న ప్రజలు

- భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి : బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ర్యాలీలో పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కవిత, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సిద్దుల పద్మ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శేఖర్‌రెడ్డిని గెలిపించాలి

పట్టణ శివారులోని రాయగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రోత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, అందుకు తనవంతు కృషి చేస్తానని భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో నేతన్న విగ్రహం నుంచి నేతాజీ చౌరస్తా వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. మరోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పరిపాలన చూశామని విద్యుత్, తాగు, సాగునీటి కోసం ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. ఈసారి బీఆర్ఎస్‌ను దొంగచాటున దెబ్బతీయడానికి కారు గుర్తును పోలిన రోడ్‌రోలర్ పార్టీ బీఫామ్ కాంగ్రెస్ అభ్యర్థి కొనుగోలు చేశారని, దీంతోనే వారి ఓటమి ఒప్పుకున్నట్లు తేలిపోయిందన్నారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ పునరుద్ధరించి ఇక్కడి కార్మికులకు చేతినిండా పని కల్పించడమే కాకుండా పార్కులో వచ్చే లాభాలను కూడా కార్మికులకు పంచుతామని హామీ ఇచ్చారు. పోచంపల్లి మీదుగా గౌరెల్లి–భద్రాద్రి హైవే రోడ్డును మంజూరు చేశామని, ఈ రోడ్డు పూర్తయితే పోచంపల్లి రెట్టింపు అభివృద్ధి చెందనుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత, కుమార్తె మన్విత‌రెడ్డి, పట్టణ ఇన్‌చార్జ్ తడక రమేశ్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, నాయకులు కోట మల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, బందారపు లక్ష్మణ్, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : మటన్ కొడుతూ ప్రచారం చేస్తున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : నమూనా ఈవీఎంలో కారు గుర్తును చూపిస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డి

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

చౌటుప్పల్ : ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఏసీపీ వై.మొగిలయ్య అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.కార్యక్రమంలో సీఐ దేవేందర్, ఎస్ఐలు యాదగిరి, ధనుంజయ్య ఉన్నారు.

జ్యోతిరావు పూలేకు నివాళి

మోత్కూరు : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మోత్కూరులో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు దొంతోజు నవీన్, ఆలకుంట్ల రవి, చిలుకమర్రి బాబుచారి, కె.యుగేందర్, పవన్, నాగప్ప, కిరణ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సాయిని యాదగిరి, దుబ్బ దానయ్య, రామ్ చెంద్రు, నానాచర్ల రమేష్, బంతిని సైదులు, గొలుసుల పెంటయ్య, పాండు, శంకర్, కుమార్ పాల్గొన్నారు.

బీజేపీకి అవకాశం ఇవ్వాలి

చౌటుప్పల్ : బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కమలం పువ్వుగుర్తుపై ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దాసోజు భిక్షమాచారి, కడారి అయిలయ్య, రంగయ్య, బుచ్చయ్య, అంజిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఎర్ర నర్సింహ, కల్పన, దీపిక, అంజమ్మ, దుర్గయ్య, సత్యనారాయణ, రంజిత్‌కుమార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలు నమ్మి మోసపోవద్దు



యాదగిరిగుట్ట : గుండ్లపల్లిలో మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : ఎన్నికల్లో ఎలగైనా గెలవాలని కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తుందని, ఆ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను గెలిపించాలని కోరుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు గౌళికార్ అరుణ, బూడిద సురేందర్, ఆవుల మమత, తాళ్లపల్లి నాగరాజు, కోఆప్షన్ సభ్యురాలు గోర్ల పద్మ, యూత్ అధ్యక్షులు ముక్కెర్ల సతీష్‌యాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నందాసు సుజాత, వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి, యాదగిరిగౌడ్, పేరబోయిన సత్యనారాయణ, ముక్కెర్ల శ్రీశైలం, దండబోయిన వీరేషం, అండాలు, కొన్యాల నర్సింహారెడ్డి, శివరాత్రి నరేష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ టీఎన్‌టీయూసీ నాయకులు ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యకు మద్దతుగా మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. కరోనా కష్టకాలంలో ఆదుకున్న బీర్ల అయిలయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రేగు బాలనర్సయ్య, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పుప్పాల గణేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు పెంటయ్య, సంపత్, బీఎంఎస్ నాయకులు అలెగ్జాండర్, సత్యనారాయణ, గంగయ్య తదితరులున్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న గొంగిడి సునీత కూతురు హర్షిత రెడ్డి

తుర్కపల్లి: మా అమ్మకు ఓటు వేసి గెలిపించండి అని గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి చిన్న కూతురు గొంగిడి హర్షితరెడ్డి మంగళవారం మండలంలోని మాధాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్, పీఏసీయస్ చైర్మెన్ నర్సింహ్మారెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీనిఖిల్, మాజీ సర్పంచ్ హరినాయక్, ఉపసర్పంచ్ సీతరాజు, సీతనారాయణ, బాలింగం, బాల్‌నర్సయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.